అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

ఎమ్మెల్యే ముఠాగోపాల్, జయసింహ
సమక్షంలో పార్టీలో చేరిన యువకులు, మహిళలు

చిక్కడపల్లి,అక్టోబర్ 20 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు.రాంనగర్ డివిజన్ బాగ్‌లింగపల్లి సూర్యనగర్ డివిజన్ యూత్ జనరల్ సెక్రటరీ నితిన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహల సమక్షంలో పెద్ద ఎత్తున్న మహిళలు, యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడిచిన ఐదు సంవత్సరాల్లో నియోజవర్గంలో అన్ని విధాలుగా అభవృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావులపాటి మోజస్, దామోదర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నాగయ్య, నాగభూషణం, నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు..

డీఈవో ఆవరణలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం భాస్కర్
– సుల్తాన్‌బజార్,అక్టోబర్ 20

మల్లేపల్లి ఐటీఐలో శుక్రవారం ఆయుధ పూజలు చేశారు. ప్రిన్సిపాల్ పుష్పాల జ్యోతిరాణి, టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఐటీఐ శిక్షణాధికారి మన్నె బోయిన కృష్ణా యాదవ్ అన్ని ట్రేడ్‌లలో అమ్మవారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. - సుల్తాన్‌బజార్,అక్టోబర్ 20

తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో శుక్రవారం అమ్మ వారి పూజలు, బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.ఈ సంధర్భంగా కమిషన్ అధికార,అనధికార సిబ్బంది,పోలీస్ సిబ్బందితో పాటు ఫిర్యాదుదారులు కమిషన్‌లో నిర్వహించిన పూజలలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం మహిళా ఉద్యోగిణులు ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ ఆడారు. - సుల్తాన్ బజార్, అక్టోబర్ 20

అమ్మవారి కృప అందరిపై ఉండాలి

● అమ్మవారి పూజల్లో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే గోపాల్

వివేక్‌నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, పార్టీ శ్రేణులు

చిక్కడపల్లి, అక్టోబర్ 20: గాంధీనగర్ డివిజన్ వివేక్‌నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారి పూజల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి కృప అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ ప్రభాకర్, శంకర్ ముదిరాజ్, మాచర్ల పద్మజ, వనజ, తుడుం లక్ష్మీ రాజేందర్, అసోసియేషన్ సభ్యులు మనోజ్, రమాకాంత్, సోను, సాయికిరణ్ పాల్గొన్నారు

● నగరంలో ప్రసిద్ధి గాంచిన చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలోని శ్రీ భువనేశ్వరీదేవి అమ్మవారు శుక్రవారం సరస్వతి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు, చండీ హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. సాయంత్రం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాధం, ఆలయ పుర్నిర్మాణ కమిటీ చైర్మన్ బాసాని పద్మ కమిటీ సభ్యులు టి.రామకృష్ణ, డాక్టర్ కె.రమణ పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కార్మికశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అమ్మవారి పుజల్లో పాల్గొన్న రాష్ట్ర సంయుక్త కార్మిక కమిషనర్ ఆర్. చంద్రశేఖరం, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి.నారాయణ

కార్మిక శాఖ కార్యాలయంలో ..

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మికశాఖ కార్యాలయంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి.నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గా మాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర సంయుక్త కార్మిక శాఖ కమిషనర్ ఆర్. చంద్రశేఖరం, మండలి కార్యదర్శి శ్యాంసుందర్ జాజు, డిప్యూటీ లేబర్ కమిషనర్లు శ్రీనివాస్‌గౌడ్, ప్రమోద్‌రెడ్డి, మండలి సభ్యుడు శివశంకర్, ఈఎస్ఐ బోర్డు సభ్యుడు మారయ్య తదితరులు హాజరై పూజలు నిర్వహించారు. కిరణ్, సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, ఉమా, కుమార్, ఆజనేయులు, రాజాలింగం, నరేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

● గాంధీనగర్ డివిజన్ జవహర్‌నరగ్‌లో జై మాతాది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాకేశ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, మారిశెట్టి నర్సింగ్ రావు, రవి శకంర్ గుప్తా, అసోసియేషన్ సభ్యులు సాయి చాణిక్యరెడ్డి, సాయి యాదద్,బాలు, మహేందర్, కార్తీక్ పాల్గొన్నారు.

జవహర్‌నరగ్‌లో ఏర్పాటుచేసిన అమ్మవారి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ తదితరులు

ప్రసాద్‌కు అక్కినేని-ఆకృతి పురస్కారం

తోటకూర ప్రసాద్‌కు అక్కినేని–ఆకృతి జాతీయ పురస్కారం ప్రదానం చేస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, సుధాకర్

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 20 : అమెరికాలోని తెలుగు సమాజానికి అండగా ఉంటూ స్వదేశంలో సేవా కార్యక్రమాలు చేస్తున్న తోటకూర ప్రసాద్‌కు అక్కినేని–ఆకృతి జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేయడం సముచితమని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆకృతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో దాదా సాహెబ్‌ఫాల్కే అవార్డుగ్రహీత అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి మహోత్సవం సందర్భంగా అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకులు డాక్టర్ తోటకూర ప్రసాద్‌కు అక్కినేని–ఆకృతి జాతీయ పురస్కార ప్రదాన కార్యక్రమం అమెరికాలోని డల్లాస్ నగరంలో శుక్రవారం నిర్వహించినట్లు ఆకృతి సుధాకర్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇనాక్ విచ్చేశారు. ఆకృతి అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆకెళ్ళ శ్రీనివాసరెడ్డి, వి. రాంభూపాల్‌రావు, ఇంద్రకరణ్, డాక్టర్ వర్ష, మోహన్, రవీందర్ పాల్గొన్నారు. తెలుగు గాయకులు చంద్రహాస్, ప్రభాకర్ కోట, లక్ష్మీ భారతి అక్కినేని చిత్రాలలోని మధురగీతాలను ఆలపించారు.

CAUTION NOTICE

The General Public are hereby cautioned and informed that my clients, viz., **1) G. BALA KRISHNA,** S/o. LATE G. Veeraiah, **2) Sri G.Lachaiah,** S/o. G. Mysaiah, **3) Sri G.ASHOK,** S/o. G Lachaiah, **4) Sri G. SRINU,** S/o. G Lachaiah, **5) Sri G. SHANKAR,** S/o. G Lachaiah, **6) Sri G. NAGARAJU,** S/o. G Mallaiah, **7) Sri G. NARSING RAO,** S/o. G Mallaiah, **8) Smt G PEDDA LAXMAMMA,** W/o. G Narasimha and **9) Smt G.LAXMI,** W/o. Late Pochaiah, all are residents of Nizampet Village, Quthbullapur Mandal, RR Dist, Telangana State., along with other members viz., **1) G. Veeraiah,** S/o. Late Mysaiah, **2) G. Satyanarayana, S/o. Late G. Veeraiaih, 3) G. Suresh, S/o. G. Lachaiah** & **4) G. Narsimha, S/o. G.Pachaiah,** had executed GPA on 25/07/2015 in favour of **M/s SSR Infra Rep.,** by its Managing Partner Sri S.S. Raju, S/o. Late S. Subbaiah having Regd. Office. Flat No. 601, Subham Residency 57, Income Tax Colony, Mehidipatnam, Hyderabad-5000 28, 2015 and the same was got registered at joint Sub Registrar I Hyderabad (RO) vide., Regd. GPA bearing Doc.No. 298 of 2015,Dt.29/07/2015,with respect to **the Land Property admeasuring to extent of Ac. 16-00 Gts in Sy. No: 186, situated at Nizampet Village, Quthbullapur Mandal, R.R. Dist, Telangana state.** That being so some principal executants No. 1,3, 8, and 13 parties to the GPA, viz., **1) G.Veeraiah, S/o. Late Mysaiah, 2) G. Satyanarayana, S/o. Late G. Veeraiaih, 3) G. Suresh, S/o. G. Lachaiah** & **4) G. Narsimha, S/o.G.Pachaiah,** have passed away on different dates and the same was intimated and conveyed to the GPA Holder, since death of some Principal Executants, the regd., GPA bearing Doc. No. 298/2015, becomes invalid and in operative in the eyes of law and my clients have also got issued a Legal Notice for cancellation of the Regd., GPA bearing Doc. No. 298/2015 to the GPA Holder.
Therefore the General Public hereby informed and cautioned not to enter into any transaction with **M/s SSR Infra with respect to the above mentioned Land Property,** in spite of this caution notice, if any one enters into any **AGREEMENTS or DEEDS** in respect of the above mentioned Land property the same shall be at their own risk and not binding on my Clients.

Sd/- B.VAMSIKRISHANA, M.AJAYKUMAR
Advocate & Associates
#Flat No. 404, Narayana Heights, Feel Khana, Hyderabad. Cell: 9000955369, 9866032710, 7207827383